WANTED
జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.
తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.
సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhinews
విశ్వ
# వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
సంపుటి:1
సంచిక:27
సోమవారం,
30.09.2024




## మహిళల కోసం మరిన్ని హాస్పిటల్స్

- మీరు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది
- వైద్యరంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం
- మహిళా సాధికారతకు కలిసికట్టుగా పనిచేద్దాం
- పింక్ పవర్‌రన్‌లో సీఎం రేవంత్ రెడ్డి

2 లో



## రూ.32,237 కోట్లు.. 116 కిలోమీటర్లు..

- మెట్రో రెండో దశకు సీఎం గ్రీన్ సిగ్నల్
- ఎయిర్‌పోర్టు మెట్రో అలైన్‌మెంట్‌లో మార్పులు
- 9 కారిడార్లలో పరుగులు తీయనున్న మెట్రో
- తుదిమెరుగులు దిద్దుకుంటున్న డీపీఆర్

**వారధి, స్టేట్ బ్యూరో:**
మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌లను అధికారులు చకచకా పూర్తి చేస్తున్నారు. డీపీఆర్‌లు తుది దశకు చేరుకున్నట్లు హైదరాబాద్

2 లో



# రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

- అన్ని శాఖల కంటే రెవెన్యూ ప్రత్యేకమైనది
- మీరు ఇచ్చే సలహాలు, సూచనలు తీసుకుంటా
- ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- అధికారులు, నేతలు జోడెడ్లలా పనిచేయాలి
- ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి
- ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కానివ్వొద్దు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వారధి, స్టేట్ బ్యూరో:**
సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన 33 జిల్లాల తహసీల్దార్లతో ముఖాముఖి కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలాగా పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ శాఖలలో అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనదని అంతే కాకుండా అన్ని సందర్భాలలో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారని మంత్రి అన్నారు. రాష్ట్రం మొత్తంలో సుమారు 972 మంది తహసీల్దార్లు ఉన్నారని, గ్రామీణ స్థాయిలో, మండల స్థాయిలో ఉండే సమస్యలను ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను మీ ద్వారా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి అన్నారు. అంతేకాకుండా రెవెన్యూ చట్టాల సవరణలో క్షేత్ర స్థాయిలో ఉండే సమస్యలకు మీరు ఇచ్చేసలహాలు, సూచనలను కూడా అవసరమైన మేరకు పరిగణలోనకి తీసుకుంటామని మంత్రి వివరించారు. ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే తపనతోనే నిరంతరం

2 లో



## జమిలి ఎన్నికలపై కేంద్రం కసరత్తు..

- ఒకేసారి 3 బిల్లులు తెచ్చేందుకు ప్లాన్
- 50 శాతం రాష్ట్రాలు ఆమోదిస్తేనే ముందుకు
- జమిలిని వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**
'ఒకే దేశం ఒకే ఎన్నిక'కు సంబంధించి ఉన్నత స్థాయి కమిటీ చేసిన సిఫార్సులను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ నేప థ్యంలో దేశవ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మూడు బిల్లులు ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో రాజ్యాంగ సవరణకు సంబంధించి రెండు బిల్లులు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ మూడింట్లో ఒక బిల్లుకు 50శాతం రాష్ట్రాల ఆమోదం అవసరం. ప్రతిపాదిత మొదటి రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా నిబంధనలను రూపొందించడం. రెండో రాజ్యాంగ సవరణ బిల్లులో.. రాష్ట్ర వ్యవహారాలకు సంబంధించిన మార్పులు, సవరణ నిబంధనలు ఉన్నాయి. ఈ బిల్లును

2 లో



## బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!

- లీగల్ నోటీసులు పంపితే భయపడతామా..?
- తప్పు చేసి దొరికిపోయావ్
- నిన్ను కాపాడడం బీజేపీ వల్ల కూడా కాదు
- రాజీనామాకు సిద్ధంగా ఉండు
- సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

2 లో



## రేవంత్‌ది హిట్లర్ పాలన

- హస్తం గుర్తు తీసేసి బుల్డోజర్ గుర్తు పెట్టుకో..
- నీ ఇల్లు కుంటలో ఉంది.. ముందు దాన్ని కూల్చు
- పేదల ఇళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు
- అవసరమైతే బుల్డోజర్‌లకు అడ్డుగా నిల్చుంటాం
- సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్
- మూసీ పరివాక ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పర్యటన

2 లో



## బ్లూ ఫిల్మ్స్ చూస్తే జైలుకే

- ఐదేళ్ల వరకూ శిక్ష ఖాయం
- సోషల్ మీడియాపై నిఘా
- అమెరికా నిఘా సంస్థతో ఒప్పందం
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

**వారధి, స్టేట్ బ్యూరో:**
సోషల్ మీడియాలో నీలి చిత్రాలు చూస్తున్న వారిపై పోలీసులు నిరంతరం సైబర్ పెట్రోలింగ్ చేస్తున్నారు. అలాగే వారిపై నిఘా పెంచుతున్నారు. చిన్నారులపై జరుగుతున్న లైంగిక

2 లో

## 40 శాతం రైతులకే రుణమాఫీ

- హామీల అమలులో ప్రభుత్వం విఫలం
- కనువిప్పు కలిగేలా నేడు బీజేపీ దీక్ష
- రుణమాఫీ కాని రైతులందరూ హాజరు కావాలి
- బీజేపీ ఎంపీ ఈటల, బీజేఎల్పీ నేత ఏలేటి

**వారధి, స్టేట్ బ్యూరో:**
సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయలేక పిల్లిగంతులు వేస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 35 నుంచి 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని ఆయన తెలిపారు. రుణమాఫీ కాలేదని మేడ్చల్‌లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున బీజేపీ దీక్ష చేపట్టబోతుందని పేర్కొన్నారు. రుణమాఫీ కాని రైతులందరూ రైతు దీక్షకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు రైతుబంధు, రైతు బీమా, రైతు బోనస్ వస్తాయనే నమ్మకం లేకుండాపోయిందని

3 లో





## సింగర్ మల్లిక్‌పై రేప్ కేసు

- మాయమాటలు చెప్పి యువతిపై అత్యాచారం
- అనంతరం బ్లాక్ మెయిల్ చేసి పలుసార్లు లైంగిక దాడి
- తరచూ ఫోన్ చేసి వేధింపులు
- అడ్డొచ్చిన కుటుంబ సభ్యులపైనా దుర్భాషలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత యువతి
- రేప్ కేసు నమోదు చేసిన జగిత్యాల పోలీసులు

2 లో

# పేదల ఇళ్ల జోలికొస్తే ఖబడ్దార్

- బుల్డోజర్లు ముందు మమ్మల్ని దాటి వెళ్లాలి
- ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇళ్లు కూల్చడమేనా
- హైడ్రా దెబ్బకు రియల్ ఎస్టేట్ ఢమాల్
- సీఎం రేవంత్ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు


**వారధి, స్టేట్ బ్యూరో:**
ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నా హైడ్రా, ప్రభుత్వ తీరు మారడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో నరేంద్ర మోదీ ఫొటో ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న బండి సంజయ్, మోదీ దేశానికి చేసిన సేవ, ఆదర్శ జీవితాన్ని తెలిపే విధంగా ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి రోజు స్వేచ్ఛ సేవా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.
తెలంగాణలో ప్రజలు హైడ్రా కూల్చివేతల వల్ల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మరోవైపు గ్రామాల్లోని సర్పంచ్‌లకు,

3 లో



## 2028లో బీసీ వ్యక్తే సీఎం

- చివరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే
- 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుదాం
- కొంత మంది నన్ను రాజీనామా చెయ్యమంటున్నారు
- మండలిలో బీసీ సమస్యల గురించి ఎవరు ప్రస్తావిస్తారు
- బీజేపీ, బీఆర్ఎస్ రిజర్వేషన్లపై ప్రకటన చేయాలి
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**వారధి, స్టేట్ బ్యూరో:**
బీసీల రిజర్వేషన్ కు సంబంధించి బీజేపీ.. బీఆర్ఎస్ లు ప్రకటన చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం కల్పించేందుకు మేమంత.. మాకెంత.. అనే నినాదంతో బీసీ లు

2 లో

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్




# మహిళల కోసం మరిన్ని హాస్పిటల్స్

**వారధి, స్టేట్ బ్యూరో:**
మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం గచ్చిబౌలి స్టేడియంలో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహక కల్పించేందుకు ఏర్పాటు చేసిన పింక్ పవర్ రన్2024 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని తమ ప్రభుత్వం నమ్ముతున్నదన్నారు. ఉమెన్ హెల్త్ కేర్ ను మెరుగు పరిచేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైద్య రంగ అభివృద్ధికి పెద్దపీటవేస్తున్నామని మహిళల కోసం మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తామని చెప్పారు. తెలంగాణ మహిళల సాధికారత కోసం మనమంతా కలిసి కట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్వాహకులను అభినందిస్తున్నాను. అంతకు ముందు ఈ రన్ ను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు.

# కాంగ్రెస్‌లోకి మరో 10 మంది ఎమ్మెల్యేలు

- గ్రేటర్‌లో త్వరలో భారీగా చేరికలు
- మూసీ బాధితులను బీఆర్ఎస్ రెచ్చగొడుతోంది
- పేదల ఇళ్లను కూల్చొద్దని ముందే చెప్పా
- హైడ్రాపై నిజనిర్ధారణ కమిటీ వేయాలి
- పేదల ఇళ్ల విషయం సీఎం దృష్టికి తీసుకెళతా
- బీఆర్ఎస్ నేతలపై ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫైర్



**వారధి, స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ పార్టీలో త్వరలో మరిన్ని చేరికలు జరుగుతాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు 10 మంది ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని కుండబద్దలు కొట్టారు. హైకోర్టు ఆదేశాలను చూపించి కొందరు ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పెద్దలు ఆపుతున్నారని.. కానీ అది ఎంతో కాలం ఉండదని అన్నారు. కాస్త ఆలస్యం అయినా మిగతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక పక్కాగా ఉంటుందన్నారు.

**హరీష్ గాడి తప్పాడు..**
బీఆర్ఎస్, బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో తిట్టిస్తున్నారని దానం ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరవప్రదంగా ఉండే హరీష్ రావు కూడా గాడి తప్పారని, బీఆర్ఎస్ నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారని, ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళానని ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పారు. హైడ్రా కూల్చివేతలపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతానని, హైడ్రా కాస్త ముందే మెల్కొంటే ప్రజల్లో అభద్రతా భావం వచ్చేది కాదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మూసీలో ఆక్రమణలు ఉన్నాయని మంత్రిగా కేటీఆర్ చెప్పలేదా అని ప్రశ్నించారు. అక్రమకట్టడాలను కూల్చేస్తామని కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని మర్చిపోయారా అని నిలదీశారు. అక్రమ కట్టడాలకు బీఆర్ఎస్ హయాంలో విచ్చలవిడిగా పర్మిషన్ ఇచ్చారని, కూల్చివేతలపై కాంగ్రెస్ పార్టీ కూడా మరింత లోతుగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు.

**పేదల ఇళ్లజోలికెళ్లొద్దని ముందే చెప్పా..**
మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడం సరికాదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మురికివాడల జోలికి వెళ్లొద్దని ముందే చెప్పానని.. జలవిహార్, ఐమాక్స్ లాంటివి చాలా ఉన్నాయన్నారు. మూసీ నిర్వాసితులకు కౌన్సిలింగ్ ఇచ్చి.. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల తర్వాత ఖాళీ చేయించాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇళ్లకు రెడ్‌మార్క్ చేయడం కచ్చితంగా తొందరపాటు చర్యే అని అన్నారు. కూల్చిన ఇళ్లకు అక్కడే నివాసాలు కల్పిస్తే మంచిదని, ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళతానని దానం నాగేందర్ అన్నారు. కూలగొట్టే ముందు హైడ్రా అక్కడి వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియజేస్తే ఇంత ఇబ్బంది అయ్యేది కాదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. చిన్న చిన్న ఘటనలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయన్నారు. ఒక చిన్నారి తన పుస్తకాలు ఇంట్లో ఉన్నాయని బోరున ఏడ్చిందని... ఈ ఘటన తనకు చాలా బాధ అనిపించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి పనులు చేసినప్పుడు ఎవరూ మాట్లాడలేదని అన్నారు.



# రూ.32,237 కోట్లు..
# 116 కిలోమీటర్లు..

**తరువాయి భాగం**
ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో రైల్ రెండో దశ డీపీఆర్‌ల (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్) తయారీ పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్ది రోజుల క్రితం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ సీనియర్ అధికారులతో సమీక్షించారు.
మెట్రో మార్గాల్లో ట్రాఫిక్ అంచనాలను సీఎంపీతో క్రాస్‌చెక్ చేయాల్సి ఉంటుంది. రెండవ దశ మెట్రో కారిడార్‌లు కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం డీపీఆర్‌లను సమర్పించడానికి ఇది తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయించిన ప్రకారం, ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ ను ఆరాంఘర్, 44వ నెంబర్ జాతీయ రహదారి (బెంగళూరు హైవే)లోని కొత్త హైకోర్టు ప్రాంతం మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకునేలా ఖరారు చేస్తున్నట్లు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

**9 కారిడార్లలో పరుగులు తీయనున్న మెట్రోరైలు**
ఎయిర్‌పోర్టు నుంచి స్కిల్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. వివిధ ప్రత్యామ్నాయాల గురించి లోతైన చర్చల తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెట్రో రెండో దశ కారిడార్ ల విస్తృత కాంటూర్‌లను ఆమోదించారు. వాటికి సంబంధించిన వివరాలు ఒకసారి పరిశీలిద్దాం. కారిడార్ 4లో : నాగోల్ ఆర్‌జీఐఏ (ఎయిర్ పోర్ట్ కారిడార్) వరకు 36.6 కి.మీ వరకు, కారిడార్ 5లో : రాయదుర్గ్ కోకాపేట్ నియోపోలీస్ వరకు 11.6 కి.మీలు వరకు, కారిడార్ 6లో : ఎంజీబీఎస్ చాంద్రాయణగుట్ట వరకు (ఓల్డ్ సిటీ కారిడార్) 7.5 కి.మీ వరకు నడవనున్నాయి. కారిడార్ 7లో : మియాపూర్ పటాన్ చెరు వరకు 13.4 కి.మీ వరకు, కారిడార్ 8లో : ఎల్బీ నగర్ హయత్‌నగర్ వరకు 7.1 కి.మీ వరకు, కారిడార్ 9లో : రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) వరకు 40 కి.మీ వరకు మెట్రో రైల్ నిర్మాణం చేయనున్నారు. రెండో దశలో మొత్తం 116.2 కిలోమీటర్ల వరకు మెట్రో రైల్ నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్ 4 (ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్) నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు దాదాపు 36.6 కి.మీ పొడవును కవర్ చేస్తుంది.
ఎల్బీ నగర్, కర్మన్‌ఘాట్, ఒవైసీ హాస్పిటల్, డీఆర్‌డీఓ, చాంద్రాయన్ గుట్ట, మైలార్‌దేవ్ పల్లి, ఆరాంఘర్, న్యూ హైకోర్టు, శంషాబాద్ జంక్షన్ ద్వారా ఎన్.హెచ్ మీదుగా ఈ మార్గం ఉంటుంది. ఈ ఎయిర్‌పోర్ట్ లైన్ వరుసగా నాగోల్, ఎల్బీ నగర్, చాంద్రాయన్ గుట్ట వద్ద ఉన్న అన్ని మెట్రో లైన్‌లకు అనుసంధానించబడుతుంది. ఈ కారిడార్ మొత్తం 36.6 కి.మీ పొడవులో, 35 కి.మీ ఎలివేట్ చేయబడుతుంది. అలాగే 1.6 కి.మీ మార్గం భూగర్భంలో వెళ్తుంది. ఈ మార్గంలో భూగర్భ స్టేషన్ ఎయిర్ పోర్ట్ స్టేషన్‌తో సహా మొత్తం 24 మెట్రో స్టేషన్లు ఉంటాయి.

# ఫోక్ సింగర్‌మల్లిక్ తేజ్‌పై రేప్ కేసు

- మాయమాటలు చెప్పి యువతిపై అత్యాచారం
- అనంతరం బ్లాక్ మెయిల్ చేసి పలుసార్లు లైంగిక దాడి
- తరచూ ఫోన్ చేసి వేధింపులు
- అడ్డొచ్చిన కుటుంబ సభ్యులపైనా దుర్భాషలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత యువతి
- రేప్ కేసు నమోదు చేసిన జగిత్యాల పోలీసులు



**వారధి న్యూస్, జగిత్యాల:**
యూట్యూబర్, ఫోక్ సింగర్ మల్లిక్ తేజ్ పై రేప్ కేసు నమోదైంది. మాయ మాటలు చెప్పి తనపై అత్యాచారం చేసినట్లు ఓ యువతి ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత బ్లాక్ మెయిల్ చేస్తూ పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ సదరు యువతి ఫిర్యాదులో పేర్కొంది. తరచూ ఫోన్ చేసి వేధిస్తూన్నాడని యువతి ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో మల్లిక్ తేజ్‌పై రేప్ కేసు నమోదు చేశారు. జగిత్యాల జిల్లా పోలీసులు. తనతో పాటు తన కుటుంబ సభ్యులపై దుర్భాషలాడాడని.. తనను వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొనడంతో అతడిపై కేసు నమోదు చేసిన జగిత్యాల పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మల్లిక్ తేజ్ రైటర్ కమ్ సింగర్. అతడి పాటలకు యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్ ఉన్నాయి. యూట్యూబ్ ఛానల్స్‌లో ఫోక్ సాంగ్స్ చేస్తున్న యువతిని మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడని.. ఎమోనషల్ బ్లాక్ మెయిల్ చేసి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ సదరు యువతి ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు జగిత్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన



**తరువాయి భాగం**
ఆలోచిస్తుందని, ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం ఉండేలా మీరు ప్రజలకు సేవలందరిచాలని మంత్రి తెలిపారు. ధరణిలోని సమస్యలతో ప్రజలు, రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని, అందుకే ముఖ్యమంత్రి ఆర్ఓఆర్ చట్టాల రూపకల్పనను చేసారని మంత్రి అన్నారు.
ఇక్కడ ఉన్నవారందరు ఎక్కువ శాతం రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని రైతుల సమస్యలు మీకందరికి తెలుసన్నారు. రెవెన్యూ శాఖల్లో ఎంత నిజాయితీగా పనిచేసినా కూడా నిందలు తప్పవని అంతరాత్మను సాక్షిగా పెట్టుకొని పనులు చేయాలన్నారు. కార్యాలయాలలో సిబ్బంది కొరత, మౌలిక వసతులు, ఫర్నీచర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోయినా మీరు అనేక సమస్యలను ఎదుర్కొంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల వరకు చేరవేయడంలో, ప్రభుత్వ భూములను రక్షించడంలో ముఖ్య భూమిక వహిస్తున్నారని అభినందించారు. అందుకనుగుణంగా మీ సమస్యలను తీర్చేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. మీరు తప్పు చేస్తే మీకు చెడ్డపేరు వస్తుందో లేదో గానీ ప్రభుత్వానికి మాత్రం చెడ్డపేరు వస్తుందని మంత్రి అన్నారు.





# రేవంత్‌ది హిట్లర్ పాలన

**వారధి, స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ ప్రభుత్వం చేసే పనులకు హస్తం గుర్తు తీసేసి, బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి కట్టుకున్న ఇల్లు కుంటలో ఉందని, ఆయన తమ్ముడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉందని తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం పర్యటించింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న ఇళ్లను పరిశీలించి, బాధితులకు ధైర్యం చెప్పారు. అనంతరం బాధితులతో బీఆర్ఎస్ బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని సూచించారు. పేదలకు ఇల్లు లేకుండా చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఉందని ఆరోపించారు. అవసరమైతే బుల్డోజర్లకు అడ్డంగా ఉంటామని స్పష్టం చేశారు. మూసీని ఆక్రమించి భవనాలు కట్టిన వారిని అడ్డుకోవట్లేదని అసహనం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని మాజీ మంత్రి హరీశ్ రావు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి తమ్ముడికి ఒక న్యాయం, పేదలకు మరో న్యాయమా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ భవన్ అందరికీ ప్రజాభవన్ అర్ధరాత్రి వచ్చినా అండగా ఉంటామని చెప్పారు. రేవంత్ రెడ్డి మౌనం వీడి స్పష్టమైన వివరణ ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి మూసీపై ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో సరైన వైద్యం అందట్లేదు, గతంలో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు అనుమతిచ్చాయని తెలిపారు. చర్యలు తీసుకోవాలనుకుంటే గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులు ధైర్యంగా ఉండాలని హరీశ్ రావు చెప్పారు.

# బ్లూ ఫిల్మ్స్ చూస్తే జైలుకే

**తరువాయి భాగం**
దాడుల వెనుక పోర్న్ వీడియోస్ ప్రభావం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో పోలీసులు ఇప్పుడు అమెరికాలోని ఓ నిఘా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థ సహాయంతో ఎవరెవరు సోషల్ మీడియాలో నీలి చిత్రాలు, వీడియోలు చూస్తున్నారు, వాటిని ఎవరికీ షేర్ చేస్తున్నారు... ఎంత సేపు చూస్తున్నారు వంటి విషయాలను నిత్యం గమనిస్తున్నారు. అలా చూస్తున్న వారి ఐపీ అడ్రస్, ఫోన్ నెంబర్, వారి లొకేషన్‌లను అమెరికా నిఘా సంస్థ క్రైం బ్యూరో రికార్డు ద్వారా స్థానిక పోలీసులకు పూర్తి సమాచారం పంపిస్తుంది. ఆ వివరాలతో పోలీసులు కేసులు నమోదు చేస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. ఇలా చూసే వారి సంఘటనలల్లో సాంకేతిక ఆధారాలు పక్కాగా ఉంటాయి. కాబట్టి వారికి న్యాయ స్థానాల్లో భారతీయ న్యాయ సంహిత పోక్సో , ఐటీ చట్టాల కింద 5 సంవత్సరాల శిక్ష ఖాయమని సీపీ హెచ్చరించారు. మన పిల్లలను మానవ మృగాల నుంచి కాపాడుకుందాం, నేర రహిత సమాజంలో భాగస్వాములవుదాం అంటూ ఆదివారం రాచకొండ పోలీసులు ఓ అవగాహన వీడియోను విడుదల చేశారు.



# జమిలి ఎన్నికలపై కేంద్రం కసరత్తు..



**తరువాయి భాగం**
కనీసం 50 శాతం రాష్ట్రాలు ఆమోదించాల్సిన అవసరం ఉంది. ఇక మూడో బిల్లు సాధారణ సవరణ బిల్లు. ఇందులో, లెజిస్లేటివ్ అసెంబ్లీలు ఉన్న ఢిల్లీ, పుదుచ్చేరి, జమ్మూకశ్మీర్ వంటి కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్టాల్లో సవరణలు చేసే నిబంధనలను ఉంటాయి. ఈ యూటీ అసెంబ్లీల నిబంధనలను, మొదటి రాజ్యాంగ సవరణ బిల్లులో ప్రతిపాదించిన రాష్ట్రాల్లో శాసనసభలు, లోక్‌సభ నిబంధనలతో సరి చేయడానికి ఈ బిల్లు ప్రవేశపెట్టనున్నారు.

**కోవింద్ కమిటీ ఏం చెప్పిందంటే..**
జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ మొత్తం 18 సవరణలు సిఫారసు చేసింది. అందులో ప్రస్తుతం ఉన్న ఆర్టికల్స్‌లో 12 కొత్త సబ్ క్లాజ్‌లను చేర్చడం. అసెంబ్లీలు ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన మూడు చట్టాలను సర్దుబాటు చేయడం ఉన్నాయి. అంతేకాకుండా మొదటి దశలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. ఆ తర్వాత 100 రోజులకు రెండో దశలో పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి స్థానిక సంస్థలకు ఎలక్షన్స్ నిర్వహించాలని సూచించింది. ఎన్నికల సంఘం మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ల మధ్య సమన్వయం కోసం ఉమ్మడి ఎలక్టోరల్ రోల్ ఉండాలని హై లెవెల్ కమిటీ సూచించింది.

**జమిలికి విపక్షాలు నో**
జమిలి ఎన్నికలు నిర్వహించి తీరుతామన్న బీజేపీ నిర్ణయాన్ని విపక్షాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. అది సాధ్యం కాదంటూ చెబుతున్నాయి. అందులో ఒకడుగు ముందుకేసింది తమిళనాడు అధికార పార్టీ డీఎంకే. ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా బీజేపీ రాష్ట్రాలను తొక్కేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించింది. జమిలి ఎన్నిక సాధ్యం కాదని చెప్పింది. "ఒకే మతం, ఒకే భాష, ఒకే ఆహారం, ఒకే సంస్కృతి, ఒకే పరీక్ష, ఒకే ఎన్నికలు, ఒకే పన్ను అంటూ అదే పాట పాడుతున్నారు. ఇది (ఒకే దేశంఒకే ఎన్నిక) అసాధ్యమైన సమస్యాత్మకమైన అంశం. ఇది ప్రజాప్రాతినిధ్య చట్టానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధం. దీంతో ఏం జరుగుతుంది? అనేక రాష్ట్ర ప్రభుత్వాల పదవీకాలం తగ్గుతుంది! రాష్ట్రాల్లో గందరగోళం నెలకొంటుంది" అని డీఎంకే విమర్శించింది.

# 2028లో బీసీ వ్యక్తే సీఎం



**తరువాయి భాగం**
ముందుకు రావాలన్నారు. 2028లో బీసీ కి చెందిన వారే తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ విషయంలో ఇంకా గైడ్ లైన్స్ ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. నా రాజీనామాకు కొంతమంది డిమాండ్ చేస్తున్నారని.. మండలిలో బీసీల సమస్యల గురించి ఎవరు ప్రస్తావిస్తారని మల్లన్న అన్నారు. రాహుల్ గాంధీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని..ఆయన అవమానపడేలా ఎప్పుడు ప్రవర్తించనన్నారు.
పోటీ పరీక్షల్లో బీసీలకు 250 మార్కుల వచ్చినా ఉద్యోగం రావడంలేదని.. బీసీలకు ఇల్లు, ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. Ews లో 10 శాతం లో వర్గీకరణ ఉన్నా.. ఇందులో పేద వాళ్ల కు అవకాశం రావడంలేదన్నారు. లక్షా 50 వేల మంది ఉన్న వెలమ కులస్తుల్లో 14 మంది ఎమ్మెల్యేలు ఉన్నారంటూ.. బీసీ ఉద్యోగులు బీసీ మీటింగ్ కు రావాలంటే భయపడుతున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి.. ఉమ్మడి రాష్ట్రం లో.. తెలంగాణ ను పరిపాలించింది అగ్ర కులాలవారేనన్నారు. తెలంగాణ లో అగ్ర వర్ణాల పరిపాలన ఆగిపోవాలి. కల్వకుర్తిలో జరిగిన వైశ్యుల మీటింగ్ లో బీసీల ఉద్యమానికి మద్దతు పలికారు. బీసీల రిజర్వేషన్లు అంటే పాలకులకు ఇబ్బంది అవుతుంది.
విద్యాశాఖలో బీసీ టీచర్లను పరిశీలిస్తే లెక్కలు, సైన్సు చెప్పే అగ్ర కులాలు హెడ్మాస్టర్ లు అవుతున్నారని.. తీన్మార్ మల్లన్న కు రెడ్డి ల ఓట్లు వద్దు బీసీల ఓట్లు చాలన్నారు. తెలంగాణలో బీసీ లు అంతా ఒకటి అయ్యామంటూ.. తెలంగాణలో బీసీ ఉద్యోగి కి అన్యాయం జరిగితే ఊరుకోమన్నారు. కొంతమంది తనపై సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తే .. ప్రభుత్వం బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉందని వారికి చెప్పారని.. ఎమ్మెల్సీ మల్లన్న అన్నారు. ఫామ్ హౌస్‌లో కూర్చుని బీసీ ఉద్యమం అంటున్న కేసీఆర్... ఆయన హయాంలో బీసీలను ఎందుకు పక్కన కూర్చోపెట్టుకోలేదని ప్రశ్నించారు.

# బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!




**వారధి, స్టేట్ బ్యూరో:**
సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడడం కష్టమే.. ఆయన రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే.. నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా..? అని కేటీఆర్ అడిగారు. బామ్మర్దికి అమృతం పంచి.. పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోమని తేల్చిచెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన డిపార్ట్‌మెంట్ లోనే ఆయన బామ్మర్ది శోద కంపెనీకి రూ. 1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది ముమ్మాటికీ నిజం. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉల్లంఘించిన మాట నిజం. శోద అనే కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్ల రూపాయాలు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే.. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు.. రాజీనామా తప్పదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# పేదల ఇళ్ల జోలికొస్తే ఖబడ్దార్



**తరువాయి భాగం**

ఎంపీటీసీలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడం లేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎలా మోసం చేసిందో, కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో మోసం చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. హైడ్రా వల్ల ఏదో జరుగుతుందని భావించామని, ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లు కూల్చడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా కూల్చివేతలకు తాము వ్యతిరేకం కాదని, చేపట్టే విధానాన్నే తప్పు పడుతున్నామని స్పష్టం చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం పక్కనపెట్టి, హైడ్రా పేరుతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ పేదల ఇండ్లను ప్రభుత్వం కూలుస్తుందన్నారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిందని, హైడ్రా వల్ల తెలంగాణ అధోగతి పాలైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పేదల ఇండ్లు కూల్చడాన్ని బీజేపీ ఖండిస్తుందని, ప్రభుత్వానికి వ్యతిరేఖంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. బీజేపీ నాయకులను దాటిన తర్వాతే హైడ్రా కూల్చివేతల జోలికి వెళ్లాలని హెచ్చరించారు. హైడ్రా విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు చేస్తామని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తెలిపారు. పుట్టిన రోజు కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే రక్తదాన శిబిర కార్యక్రమాలు చేశామని, హెల్త్ క్యాంపుల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు ఖాదీ వస్త్రాలను వేసుకునే కార్యక్రమాలను చేపడతామని ఆయన చెప్పారు. దేశాన్ని నరేంద్ర మోదీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.



# దేవీ నవరాత్రి ఉత్సవాలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం

**ఆలయ ఈవో ప్రధాన, అర్చకులు అందజేత**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ మహంకాళి ఆలయం లో దసరా శ్రవణ నవరత్న ఉత్సవాల కు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు ఆలయ ఈవో మనోహర్ రెడ్డి తెలిపారు. దేవీ నవరాత్రుల ఉత్సవాలు అక్టోబర్ మూడో తారీకు నుండి 12వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామతీర్థ శర్మ, చండీ పారాయాదరు వేణుమాధవ్ శర్మ పాల్గొన్నారు.

# వలస కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి



**వారధి న్యూస్, కూకట్ పల్లి:** బతుకుతెరువు కోసం పొట్ట చేత పట్టుకొని నగరానికి వలస వచ్చిన ఓ నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కూకట్ పల్లి రంగనాయక స్వామి ఆలయం సమీపంలోని హానర్స్ నిర్మాణ సంస్థలో భూగర్భ పవర్ కేబుల్ లైన్ వేయడానికి బీహార్‌కు చెందిన రవికుమార్ గొయ్యి తవ్వుతున్న క్రమంలో పైనుండి మట్టి పెల్లు ఆయనపై పడిపోయాయి. దాన్ని గమనించిన అక్కడి సిబ్బంది వెంటనే స్పందించి రవికుమార్‌ను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు, అయితే ఆ సమయంలోనే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు.హానర్స్ నిర్మాణ సంస్థలో వలస కూలీలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని, అయితే నిర్మాణ సంస్థ చర్యలు తీసుకోవడం లేదని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. బాధితుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని అక్కడి సిబ్బంది డిమాండ్ చేశారు.నిర్మాణ రంగ కార్మికుల పట్ల భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయని, కార్మికుల భద్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కూకట్ పల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు

**వారధి న్యూస్, కొల్లాపూర్:** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని రాణి ఇందిరా దేవి పాఠశాల కోసం రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన పాఠశాలగా మరమ్మత్తు పనులు చేయడానికి నిధులు మంజూరు చేశారు. ఆదివారం, మంత్రి జూపల్లి పాఠశాలను సందర్శించి, జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా, మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గంలో పాఠశాల అభివృద్ధి కోసం ఎంత నిధులైన కూడా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడి పడి ఉన్నందున, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అభ్యసించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మరియు విద్యార్థులు చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామంటూ ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల విముక్తి కోసం ధర్నా కార్యక్రమం



**వారధి న్యూస్, సంస్థాన్ నారాయణపుర్:** హిందూ దేవాలయాల విముక్తి కోసం నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థాన్ నారాయణపుర్ మండల విహెచ్‌పి అధ్యక్షుడు ఐతరాజు స్వామి ఆదివారం ప్రకటించారు.విహెచ్‌పి దేశవ్యాప్తంగా ఈ ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు బిహెచ్‌పి కేంద్ర కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు ఆయన వివరించారు. దేవాలయాలను విహెచ్‌పికి అప్పగించాలని, ప్రభుత్వాలు నిర్వహించడం సరి కాదని పేర్కొన్నారు.అలాగే, దేవాలయాలకు సంబంధించి వాణిజ్య సముదాయాల్లో హిందువులకు మాత్రమే అవకాశం కల్పించాలని కోరారు. హిందూ దేవాలయాల్లో ప్రభుత్వ జోక్యాలను తగ్గించాలని తదితర డిమాండ్లతో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో హిందువులంతా పాల్గొనాలని ఐతరాజు స్వామి కోరారు.కార్యక్రమంలో విహెచ్‌పి మండల ఉపాధ్యక్షులు రాస మల్ల ముత్యాలు, ప్రధాన కార్యదర్శి పట్నం బాలకృష్ణ, కిషోర్, సుర్వి రవి, ఉష్కాగులగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏ నాయకుడొస్తాడో బీసీ ప్రజల రాజ్య ఆకాంక్ష కోసం...



తెలంగాణ గడ్డమీద జరిగి పోయిన ప్రతి ఉద్యమం చివరన,ఉద్యమాలలో పాల్గొన్న సామాన్య ప్రజలు, విద్యావంతులు మేధావులు సైతం వెను తిరిగి చూస్తే, వారు నడిరోడ్డు చౌరస్తాలో వదిలివేయబడి నిలుచుండి ఎటు పోవాలో తెలియని అయోమయ, సందిగ్ధ పరిస్థితుల్లోకి నెట్టివేయబడి ఉన్నామని తెలుసుకునే లోగా ఉద్యమాలకు నాయకత్వం వహించిన వారు అందనంత ఎత్తులోనైనా కనబడతారు లేదా ఏ ఆశయాల కోసం ఉద్యమించారో ఆ ఆశయాలకు అందనంత దూరం వెళ్లిపోతారు ఇది నేటి తెలంగాణ సభండ బీసీ కులాల ఉద్యమాల దీనస్థితి.

ఏ బీసీ ఉద్యమ నాయకుని నాయకత్వంలో బహుజనులకు రాజకీయ అధికారం వస్తుందో!? అని అగ్రకుల పెత్తందార్ల పాలకుల అవినీతి దోపిడీ అణిచివేతను ప్రశ్నించిన ప్రతి నాయకుడిని తెలంగాణ బీసీ ప్రజలు తమ హక్కున చేర్చుకున్నారు, భుజానెత్తుకొని మా నాయకుడొచ్చాడని గర్వంగా చెప్పుకున్న సబ్బండ బీసీ జన సమాజం, 75 సంవత్సరాలుగా అన్ని రంగాలలో అణిచివేయబడిన ప్రజలు మా జాతికి కూడా పాలక అధికారం అందుతుందని కలలుగన్న ఎందరో నిరుద్యోగ యువకులు విద్యావంతులు సామాన్య ప్రజలు బతుకుతెరువు పోరు నొదిలి,ప్రజలను వంచించిన పాలకులను గద్దె దించుడొ, సచ్చుడో,అని తెగించి పోరుబాట పట్టిన ప్రజల సంగతి ఏమిటి? పదేండ్ల కాలం ప్రజలపై మోపిన పన్నుల వసూలుతొ,జమైన ప్రజాధనాన్ని దోపిడీ చేసిన పాలకుల దోస్తుతో బహుజనులకు రాజ్యమొస్తుందా? రాజ్యసభ సీట్లతో ఎంపీ సీట్లతో నామినేటెడ్ పదవులతో అడుక్కుని ఐదో,ఆరో ఎక్కువ ఎమ్మెల్యే సీట్లు తెచ్చుకున్న సబ్బండ బీసీ కులాలకు పాలనా అధికారం వస్తుందా? నిస్వార్థంగా నిజాయితీగా పాలకుల ప్రలోభాలకు, పదవులకు దశాబ్దాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అధికారానికి దూరం చేయబడ్డ వర్గాల ప్రజల కోసమే ఉద్యమిస్తున్న వారి పరిస్థితి ఏమిటి, తెలంగాణ పోరు గడ్డమీద ఎలాంటి ఉద్యమ నాయకుల నమ్మాలో ప్రజలకు ఒక పెద్దప్రశ్నగా మిగిలింది.

50యేండ్లుగ తెలంగాణ సాధన కోసం పోరాడి ప్రాణాలర్పించి తెలంగాణ సాధించి తెచ్చి దొరల,రెడ్ల నాయకులకు అప్పగించిన చేదు అనుభవం నుంచి తెలంగాణ బీసీ సబ్బండ సమాజం నేర్చుకున్నదేమిటి? నాటి తెలంగాణ సాయుధపోరు నుంచి నేటి ఉద్యమాల వరకు ప్రజలను, ఉద్యమ పోరులో ఉరికించి,ఉద్యమాలకు ఊపిరి పోసిన ప్రజలను వంచించి ప్రజల ఉద్యమ ఆకాంక్షలను ,ఆవేశాలను స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకొని తెలంగాణ ప్రజల ఉద్యమాల ఆకాంక్షలను నీరుగార్చి నెరవేర్చని ఉద్యమ నాయకత్వాలే అధికం, కాని నాయకులను వంచించిన చరిత్ర తెలంగాణ ప్రజలకు లేదు తెలంగాణ పోరుగడ్డలో.

ఎన్నో ఉద్యమాల త్యాగాలు, నమ్మకద్రోహాలు తెలంగాణ ప్రజల మెదల్లలో నిక్షిప్తమై ఉన్నప్పటికీ తెలంగాణలోని సబ్బండ బీసీ జాతి ప్రజల హృదయాలలో ఆరని రాజకీయ ఆకాంక్ష వెలితి రగులుతూనే ఉంది ఆ వెలితిని పూరించే నిస్వార్థ రాజకీయ నాయకత్వం కోసం తెలంగాణ బీసీ సబ్బండ సమాజం ఎదురుచూస్తూనే ఉంటుంది.

ప్రజలు ఎప్పుడూ వైట్ పేపర్ లాంటివారు ఎవరేమి రాసిన అదే నిజమనుకుంటారు అదే అనుసరిస్తారు అది పసిగట్టిన జాతి నాయకత్వం వారి సొంత జాతి రాజకీయ స్వప్రయోజనాల కోసం ప్రజల బలహీనతలను ఉపయోగించుకుంటారు,వారి అధికారాన్ని శాశ్వతం చేసుకునే పాలసీ పాలనను బలోపేతం చేసుకుని,మెజారిటీ ప్రజలను పాలకులు విదిలించే సంక్షేమ పథకాల వెనక పరిగెత్తే వలయంలోకి నెట్టివేస్తారు. రాష్ట్ర రాజకీయ,ఆర్థిక,ఉత్పత్తి సాధనాలన్నీ వారిజాతి గుప్పెట్లో ఉంచుకునే విధంగా ప్రజల పేర పాలన ముసుగులో ప్రజల మభ్యపెట్టే పథకాల పందేరంలో ప్రజలను ఓట్లు వేయడానికే పరిమితంచేస్తారు

. ఏ వర్గ ప్రయోజనాల కోసం ప్రభుత్వ పాలనా పథకాలు కొనసాగుతున్నావొ?ప్రజలు గుర్తించలేని పరిస్థితి, ఏ జాతి మేధావర్గం ఆయా కాలాలలో ఆ జాతి పోగొట్టుకున్న రాజకీయ ఆర్థిక హక్కుల గురించి ఆలోచించరొ ఆ ప్రజలను మేల్కొల్పదో ఆజాతి బానిసత్వంలొ మగ్గిపోతుంది కావున అణచివేయబడ్డ జాతి రాజకీయ చైతన్యం చేయడంతోనే ఆజాతి భవిషత్తు నిర్ణయించడంలో ఆజాతి మేధా వర్గం పై విద్యావంతులపై గురుతర బాధ్యత ఉంటుంది.



**అక్కల బాబుగౌడ్**
**సెల్ నె.9704356216**
**సమాజ్ వాది పార్టీ**
**రాష్ట్ర ప్రధానకార్యదర్శి, తెలంగాణ స్టేట్**



# గాంధీ మెట్రో వద్ద ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

- **గాంధీ హాస్పిటల్ పరిసరాల ప్రాంతాలలో పార్కింగ్ చేయరాదు**
- **చిలకలగూడ డివిజన్ ట్రాఫిక్ సిఐ**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** చిలకలగూడ డివిజన్ ట్రాఫిక్ పోలీసులు గాంధీ మెట్రో స్టేషన్ పక్కన ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గాంధీ హాస్పిటల్ పక్కన అక్రమ పార్కింగ్ చేసిన డి సి ఎం వాహనాలకు నోటీసులు అందజేశారు. గాంధీ హాస్పిటల్ పక్కన ఫుట్పాతులపై అక్రమ పార్కింగ్ చేయరాదని హెచ్చరించిన ట్రాఫిక్ సిఐ. మెట్రో స్టేషన్ కింద యాచకులను ఖాళీ చేయించిన విషయం తెలిసినదే. గాంధీ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించరాదని నిర్వాహకులకు సూచించిన ట్రాఫిక్ సీఐ.

# 40 శాతం రైతులకే రుణమాఫీ

**తరువాయి భాగం**

బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అరాచక ప్రభుత్వంతో రైతులకు అన్యాయం జరుగుతోందని, రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేస్తున్నామన్నారు. నాడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శాసనసభ ఎన్నికల్లో 418 హామీలను ఇచ్చారని, ఆయా హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అందులో ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, రకరకాలుగా ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. వరంగల్ డిక్లరేషన్ పేరు మీద రాహుల్ గాంధీని తీసుకువచ్చి అమాయకమైన రైతులకు మాయమాటలు చెప్పారని దుయ్యబట్టారు. రైతన్నలకు రుణమాఫీ చేస్తానని, పంటకు గిట్టుబాటు ధర ఇస్తానని చెప్పి, దానిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని మండిపడ్డారు.

# త్వరలోనే ఆర్టీసీలో 3వేల ఉద్యోగాలు భర్తీ

- **నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల్లోకి తెస్తాం**
- **ఇప్పటి వరకు 92 కోట్ల మహిళల ఉచిత ప్రయాణం**
- **రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
- **35 సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం**



**వారధి, స్టేట్ బ్యూరో:**
త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి టీజీ ఆర్టీసీలో మూడు వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో రీజియన్‌కు కేటాయించిన 35 సూపర్ లగ్జరీ ఎలక్ట్రికల్ బస్సులను సంస్థ వైస్ చైర్మన్, ఎండీ సజ్జనార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సభలో మంత్రి మాట్లాడారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థను లాభాల్లోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అందులో భాగంగా డీజీల్ భారాన్ని తగ్గించుకోవడంతోపాటు కాలుష్య రహితం కోసం 2,500 ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేయగా, వెయ్యి బస్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు ప్రస్తుతం జంట నగరాల్లో 500బస్సులు నడుస్తున్నాయని, రానున్న రోజుల్లో డీజీల్ బస్సులను పూర్తిగా తొలగిస్తామన్నారు. భవిష్యత్ తరాలను కాలుష్యరహిత వాతవారణం అందించడానికి ఎలక్ట్రికల్ బస్సులను తీసుకు వస్తున్నామని తెలిపారు. దసరాలోగా ఉద్యోగులకు బాండ్ల రూపంలో ఉన్న బకాయిలు చెల్లిస్తామన్నారు. మహా లక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 92కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకోగా, సంస్థకు రూ.3,200కోట్ల ఆదాయం చేకూరిందన్నారు.

# విమర్శలకు చేతలతో సమాధానమిస్తా

- **డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్ ప్రమాణం**
- **ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు కూడా**



**వారధి న్యూస్, చెన్నై:**

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమోట్ అయ్యారు. కేబినెట్‌లో కొత్తగా చేరిన మంత్రులు ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మంత్రులు సెంథిల్ బాలాజీ, డాక్టర్ గోవి చెళియన్, ఆర్ రాజేంద్రన్, ఎస్ఎం నాజర్ చేత గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రమాణం చేయించారు. సెంథిల్‌కు విద్యుత్, ఎక్సైజ్ శాఖ, చెళియన్‌కు విద్యాశాఖ, నాజర్‌కు మైనార్టీ వ్యవహారాలు, రాజేంద్రన్‌కు పర్యటక శాఖలను కేటాయించారు. తమిళనాడు రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ డీఎంకే పార్టీ నేతలు, మిత్రపక్షాల నేతలు హాజరయ్యారు.

'విమర్శలకు చేతలతో సమాధానమిస్తా'

అంతకుముందు చెన్నైలోని కరుణానిధి మెమోరియల్ వద్ద ఉదయనిధి స్టాలిన్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఉదయనిధి ముఖ్యమంత్రి, మంత్రులు తనకు పెద్ద బాధ్యత అప్పగించారని చెప్పారు. వారి నమ్మకాన్ని కాపాడుకునేలా పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తనపై వచ్చిన విమర్శలపై కూడా స్పందించారు. విమర్శలు ఎప్పుడూ ఉంటాయని, అయితే, వాటన్నింటినీ తీసుకుని సాధ్యమైనంత వరకు ప్రజలకు మంచి చేస్తానన్నారు. తన పనితోనే విమర్శలకు సమాధానమిస్తానని చెప్పారు.



# మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

- **స్టేజ్‌పై మాట్లాడుతూనే కుప్పకూలబోయిన ఏఐసీసీ చీఫ్**
- **వెంటనే కింద పడకుండా పట్టుకున్న నేతలు**
- **ప్రసంగం దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్**

**వారధి న్యూస్, శ్రీనగర్:**
కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. జమ్మూకశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆదివారం ఆ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఆయన అదుపు తప్పి పడపోబోయారు. దీంతో అక్కడున్న నేతలు ఖర్గేను పట్టుకున్నారు. వెంటనే నీరు తాగించారు. అయినప్పటికీ ఆయన ప్రసంగాన్ని మాత్రం ఆపలేదు. పార్టీ నేతలు ఆయనను పట్టుకుని నిలబడి ఉండగా ప్రసంగాన్ని కొనసాగించారు.అయితే మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వెంటనే పార్టీ అగ్రనాయకత్వం జమ్మూకశ్మీర్ నేతలను అప్రమత్తంగా ఉండమని సూచించింది. అనంతరం కతువా ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం పార్టీ నాయకులు ఖర్గేని తీసుకెళ్లారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు బీపీ సమస్య ఉన్నట్లు గుర్తించారు. అదే సమయంలో మల్లికార్జున ఖర్గే ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన కుమారుడు ప్రియాంక్ ఖర్గే సోషల్ మీడియాలో వెల్లడించారు.

4
సోమవారం, 30.09.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## భగత్ సింగ్ యువత ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు

**వారధి న్యూస్, మందమర్రి :** భగత్ సింగ్ యువత ఆధ్వర్యంలో మందమర్రి మార్కెట్లో శనివారం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. జయంతిలో భాగంగా భగత్ సింగ్ యువత స్థానిక దుకాణాల్లో పండ్ల షాపులలో గల వ్యాపారస్తులకు మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువత అందే శ్రీకాంత్,రాయబారపు కిరణ్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలను యువత కొనసాగించాలని ముఖ్యంగా యువత నేటి కాలంలో పక్కదోవ పట్టకుండా సరైన దారులు నడుస్తూ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో భగత్ సింగ్ యువత, రామన్ కాలనీ యువత, పలు ఏరియాలలో నుండి యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మహబూబ్‌నగర్‌లో అరుదైన గుడ్డిపాము పట్టివేత

**వారధి న్యూస్, జడ్చర్ల :** మహబూబ్‌నగర్‌లోని ఒక విలేకరి ఇంట్లోని సంపులో పాము కనిపించడంతో, అతను డా. సదాశివయ్యకు సమాచారం అందించాడు. వెంటనే సదాశివయ్య శిష్యుడు రాహుల్ అక్కడకు చేరుకుని ఆ పామును రక్షించి తీసుకువచ్చాడు. ఈ పాముకు శాస్త్రీయ నామం రాంఫోటిప్లాప్స్ బ్రామినస్, దీనిని స్థానికంగా గుడ్డి పాము అని అంటారు. ఇది విషరహిత సర్పం, కళ్ళపై పోలుసులు ఉండటంతో కళ్ళు కనబడవు. అయితే, చిన్న వానపాములు, కీటకాలు, మరియు వాటి గుడ్లను తిని జీవిస్తుందని డా. సదాశివయ్య వివరించారు.ఈ పాములు సాధారణంగా బొరియల్లో నివసిస్తాయి, అయితే వర్షాకాలంలో వాటి నివాసం నీటితో నిండిపోయినప్పుడు ఇళ్లలోకి వస్తాయి. రాత్రి సమయంలో ఎక్కువగా చురుగ్గా ఉండే ఈ పాములు, ఆపద సమయంలో దుర్వాసనతో కూడిన ద్రవాన్ని విడుదల చేసి రక్షణ పొందుతాయి. సాధారణంగా 20 సెంటీమీటర్ల వరకు పెరుగుతున్న గుడ్డి పాములు, మహబూబ్‌నగర్‌లో పట్టిన ఈ పాము 40 సెంటీమీటర్ల పొడవుతో ఉంది. ఇంత పెద్ద గుడ్డి పామును చూడటం చాలా అరుదని డా. సదాశివయ్య తెలిపారు.



### బజ్జీల కారణంగా ఘర్షణ

## కాగుతున్న నూనెతో దాడి

**వారధి న్యూస్, గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. నిన్న సాయంత్రం బుజ్జన్న గౌడ్ హోటల్ కి వినోద్ అనే వ్యక్తి వచ్చి మిర్చి బజ్జీలు తీసుకున్నాడు. కానీ, ఉద్దెర (బ్యాగ్) ఇవ్వమని అడగడంతో హోటల్ యజమాని బుజ్జన్న గౌడ్ ఆ అవసరం లేదని చెప్పాడు.అదే విషయంపై విభేదం పెరగడంతో, కోపంతో చిందులు తొక్కిన వినోద్ హోటల్ యజమాని బుజ్జన్న గౌడ్ పై కాగుతున్న నూనె పోశాడు. ఆ సమయంలో వెనుక ఉన్న వీరేష్ అనే వ్యక్తిపై కూడా నూనె పడటంతో ఇద్దరూ తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు.వీరేష్ భార్య శంకరమ్మ ఫిర్యాదు మేరకు, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేటీదొడ్డి ఎస్సై శ్రీనివాసులు వెల్లడించారు.



## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెల్ల రక్త కణాలు దానం

**వారధి న్యూస్,కొల్లాపూర్ :** నియోజకవర్గంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన ఆకునమోని స్రవంతి, 18 సంవత్సరాల వయస్సుతో డెంగ్యూ జ్వరంతో నాగర్ కర్నూల్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆమెకు తెల్ల రక్త కణాలు అవసరమని డాక్టర్లు నిర్ధారించారు. అయితే రక్తం లభించకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ను ఆశ్రయించగా, వెంటనే స్పందించిన ఫౌండేషన్ సభ్యుడు శశాంక్ పాజిటివ్ తెల్ల రక్త కణాలను దానం చేశారు. రక్తం అవసరమైనప్పుడు, ముఖ్యంగా డెంగ్యూ, తలసేమియా, డయాలసిస్ వంటి పరిస్థితుల్లో రక్తదానం చేయాల్సిన ప్రాముఖ్యతను గుర్తిస్తూ, యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు మహేందర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, నాగర్ కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ మహేందర్, ఆకునమోని శేఖర్, సత్యం, అరుష్, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ బసంత్ పాల్గొన్నారు.






## అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:**నాగర్ కర్నూలు జిల్లాఅచ్చంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఎమ్మెల్యే డా.వంశీ కృష్ణ ఆదివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన వారితో మాట్లాడుతూ డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. పేద ప్రజలకు వైద్యం అందించాలని ఉద్దేశంతోనే డాక్టర్లందరూ వారి వారి డ్యూటీ టైంలో హాస్పిటల్లో అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు.అనంతరం పేషంట్ల వార్డులలో కలిగి య తిరుగుతూ పేషెంట్లను వారికి అందుతున్న చికిత్సలను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే వెంట స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు

నాయకులు, అంతటి మల్లేష్ దితరులు పాల్గొన్నారు.

## గాంధీ మెడికల్ కాలేజీ పరిశోధనకు "రచయిత్రి భారతి " పార్థివదేహం



**వారధి న్యూస్, హైదరాబాద్ :** ప్రముఖ రచయిత్రి, తెలుగు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ విజయ భారతి సనత్ నగర్ లో కన్నుమూశారు. 1941 లో కొనసీమ జిల్లా రాజోలు లో జన్మించిన ఈమె, పద్మభూషణ్ బోయ భీమన్న కూతురు . దివంగత సామాజికవేత్త బొజ్జ తారకం సతీమణి. 20 కి పైగా పుస్తకాలు రాసి, ఎన్నో పురస్కారాలు పొందారు.ఈమె కుమారుడు రాహుల్ బొజ్జ ప్రస్తుతం నీటిపారుదాలతో శాఖ కార్యదర్శి ఉన్నారు. భారతి పార్థివదేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అందించనున్నారుని కుటుంబ సభ్యులు తెలిపారు.



## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వారధి న్యూస్, చేర్యాల:** 200405 సాంగిక సంక్షేమ గురుకుల పాఠశాల ssc బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇరవై సంవత్సరాల తరువాత ఘనంగా జరుపుకున్నారు. ముందుగా తమతో పాటు చదువుకున్న ముగ్గురు విద్యార్థులు చనిపోయారు వారిని గుర్తు చేస్తూ రెండు నిముషాలు మౌనం పాటించి, ఆత్మీయ సమ్మేళన ప్రోగ్రాం ను ప్రారంభించారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానం చేసి, శిల్డ్లు అందచేసిన వారిని గౌరవించారు, 200405 బ్యాచ్ లో మొత్తం 80 మంది ఉన్నారు ఇందులో చాలా మంది ఉద్యోగం రీత్యా స్థిర పడ్డారు. వీరిని చూసి వీరికి విద్యా బుద్ధులు నేర్పిన గురువులు వీరిని ఆశీర్వదించారు, చిన్నప్పుడు చేసిన అల్లరి, ఆటలు, పాటలు, వీటిని గుర్తు చేసుకొని కొంతమంది విద్యార్థులు బావోద్వే గానికి గురయ్యారు. ఈ వేదిక ను పంచుకోవడం కోసం చాలా దూర ప్రాంతాలనుండి ఇక్కడికి వచ్చారు. ఒక ఉపాధ్యాయుడు 250 కిలోమీటర్ల నుండి ( మహారాష్ట్ర ) నుండి వచ్చాడు ఇలా కలుసుకోవడం ఇరవై సంవత్సరాల తరువాత జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు, విద్యార్థులు అన్నారు.



## రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమానికి రిలయన్స్ స్మార్ట్ చేయూత

- **అభినందించిన రెడ్ క్రాస్ ప్రతినిధులు.**

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏనుగొండ లో నిర్వహిస్తున్న సన్నిధి ఆశ్రమానికి స్థానిక రిలయన్స్ స్మార్ట్ చేయూతను అందించింది. ఆదివారం సన్నిధి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిలయన్స్ స్మార్ట్ స్టోర్ మేనేజర్ రమేష్, ఏ ఎస్ యం నర్సిములు 24 వేల రూపాయల విలువ చేసే బియ్యం, పప్పు, ఆయిల్, ఉప్మా రవ్వ, గోధుమ పిండి, ఇడ్లి రవ్వ,స్వీట్స్, జ్యూస్ తదితర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ జి.రమణయ్య, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ లు మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు రిలయన్స్ స్మార్ట్ నిత్యావసర సరుకులు ఉచితంగా అంద జేయడం అభినందనీయం అన్నారు. ప్రతి ఏటా సన్నిధి ఆశ్రమానికి సహకారం అందించందంపై హర్షణీయం అన్నారు. రిలయన్స్ స్మార్ట్ స్టోర్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతను ఇవ్వడం లో రిలయన్స్ స్మార్ట్ ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్నిధి ఆశ్రమం సూపరింటెండెంట్ వెంకటేశ్వర మ్మ, రాజేశ్వరి, రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులు నర్సిములు, శివ కుమార్ , సాయి కుమార్, కురుమయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బస్సు వేళలను మార్చాలని డిఎంకు గ్రామస్తుల వినతి

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:**తెలకపల్లి మండల పరిధిలోని లక్నారం గ్రామంకు అచ్చంపేట డిపో నుండి వచ్చే బస్సు వేళలను మార్చాలని కోరుతూ ఆదివారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ నాయకులు జిటి శ్యామ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఆవంచ సాల్వా చారి లు అచ్చంపేట డిపో డిఎం కి వినతి పత్రం అందజేశారు. గత మూడు సంవత్సరాల నుండి అచ్చంపేట నుండి వచ్చే బస్సు ఉదయం 7:30 కి లక్నారం చేరుకుంటుంది. ఆ సమయానికి బస్సు వస్తే విద్యార్థులకు తిని వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు వేళ లను 8:30 కు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. బస్సు మిస్ అయితే లక్నవరం నుండి గోలగుండం మూడు కిలోమీటర్లు రెగ్యులర్ గా నడుచుకుంటూ వెళ్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట డిపో డిఎం విద్యార్థులపై చొరవ చూపి బస్సు వేళలో మార్చాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిఎం ఈ విషయంపై సానుకూలంగా స్పందించి టైం మార్పుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



## మహంకాళి సికింద్రాబాద్ జిల్లాలో జోరుగా బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు

- **కంటెస్టెడ్ ఎమ్మెల్యే,జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల సారంగా పాణి**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీలో యువత పెద్ద ఎత్తున సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కులాలు మతాలకు అతీతంగా బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని మేకల సారంగపాణి అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద అపారమైన నమ్మకంతో, మహిళలు యువకులు రెట్టింపు ఉత్సాహంతో బిజెపి పార్టీ చేరుతున్నారని, గతంలో కంటే ఎక్కువ మెంబర్షిప్ పూర్తి చేస్తామని సారంగపాణి అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలు అక్రమాలు అవినీతి ప్రజలు విసిగి వేసారి పోయారని, ప్రత్యమ్నయంగా దేశం కోసం ధర్మం సాధన కోసం బిజెపి పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ తెలంగాణ లో అధికారం లోకి రాబోతుందని ప్రజలు నమ్ముతున్నారని సారంగపాణి తెలిపారు. గతంలో నిధులు, నీళ్లు నియామకాల పేరు తో కెసిఆర్ మోసం చేశాడని అందుకే ఆయనని ఇంటికి పంపించారని ఈ సందర్భంగా వెల్లడించారు . ఇప్పుడు అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద వారిని నమ్మి ఓటేస్తే దిక్కులేని వారిగా పేద ప్రజల జీవితాలను రోడ్డుపాలు చేస్తున్నారని సారంగపాణి ఆరోపణ చేశారు . గద్దె ను ఎక్కటానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఇచ్చిన వాగ్దానాలు, ప్రజా సమస్యలను పక్కదారి మళ్లించడానికి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. కష్టాల్లో పేదల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని వారికి అండగా ఉంటుందని మేకల సారంగపాణి తెలిపారు. బిజెపి కార్యకర్తలందరూ గడపగడపకు తిరిగి మహంకాళి సికింద్రాబాద్ జిల్లాలో 3 లక్షల నెంబర్ షిప్ చేపిస్తామని సారంగపాణి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం అవసరమని గుర్తించారని అందుకే బిజెపి సభ్యత్వంలో అందరు పాల్గొంటున్నారని తెలిపారు. రానున్న ఏ ఎన్నికలైన బిజెపి గెలుపే లక్ష్యంగా సభ్యత్వం సాగుతుందని, మా టార్గెట్ ను కంప్లీట్ చేయడమే కాకుండా నిర్మాణాత్మకంగా బిజెపిని తీర్చిదిద్దుతామని మేకల సారంగపాణి అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున బిజెపిలో చేరాలని అయన విజ్ఞప్తి చేస్తున్నారు.



## పేదలకు వ్యవసాయ భూమే గ్యారెంటీ, దాన్ని అమలు చేయాలి

- **వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య**

**వారాధి న్యూస్, వనపర్తి టౌన్:**వ్యవసాయ కార్మికుల బతుకు భద్రత కల్పించేది వ్యవసాయ భూమి అని, రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని వ్యవసాయ కార్మికులకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి కార్యాలయంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణ సమావేశంలో ముఖ్యఅతిథిగా కలకొండ కాంతయ్య పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు బతుకు భద్రత నిచ్చే భూమి ఇవ్వకుండా, ఇండ్లు ,ఇండ్ల స్థలాలు, పింఛన్లు వంటి సంక్షేమ పథకాలతో ఎంతకాలం పాలన సాగిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడచినా దేశంలో ఇంకా 50 శాతం వ్యవసాయ కార్మికులు ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తున్నాయన్నారు. వాళ్ల భవిష్యత్తు కోసం నిర్దిష్ట చర్యలు చేపట్టకపోవటమే కారణమన్నారు. వ్యవసాయ కార్మికులకు గ్రామాల్లో గిట్టుబాటు కూలి అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఏటా రూ. 12000 ఇస్తామని హామీ ఇచ్చిన ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. రోజు కూలి చేసుకునే ఉపాధి హామీ కూలీలకు ఇంకా నెలరోజుల వేతనం ఇంకా పెండింగ్ ఉందన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను అరకొరగా అమలు చేస్తోందని విమర్శించారు. పేదలకు వ్యవసాయ భూమే గ్యారెంటీ అని దాన్ని అమలు చేయాలని కోరారు. హామీ ఇచ్చిన మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగ భృతి, రైతుబంధు తదితర పథకాలు అమలు చేయకపోవడం వల్లే కెసిఆర్ ను ప్రజలు ఓడించారాని కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని గుర్తించాలన్నారు. వ్యవసాయ కార్మికులు గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకొని హక్కుల కోసం పోరాడాలి అన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా 28 జిల్లాలో జిల్లా కమిటీలు, వందలాది మండల కమిటీలు ఉన్నాయన్నారు. రాష్ట్రం నుంచి నాలుగు లక్షల సభ్యత్వం చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మూడో మహాసభలు, వనపర్తి జిల్లా మహాసభ త్వరలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె. చంద్రయ్య, అబ్రహం, నాయకులు శ్రీరామ్, రమేష్, గోపాలకృష్ణ, చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ నూతన కార్యవర్గం ఎన్నిక



**వారధి న్యూస్ ,సిద్దిపేట:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సిద్దిపేట శాఖలో నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షుడిగా డాక్టర్ చందర్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా ఏ. భాస్కర్, జనరల్ సెక్రటరీగా డాక్టర్ వెనిశెట్టి గణేష్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ అరుణ్‌సంతోష్, డాక్టర్ బాబు, మరియు ట్రెజరర్‌గా డాక్టర్ ప్రణీత్‌కుమార్ ఎన్నికయ్యారు.స్టేట్ కౌన్సిల్ మెంబర్స్‌గా డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రామ్మోహన్ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ఆనంద్‌రాజ్, డాక్టర్ వేణుగోపాల్‌చారి, డాక్టర్ సంపత్, డాక్టర్ వీరన్న, డాక్టర్ శ్రవణ్‌కుమార్, మరియు డాక్టర్ సురేష్‌రెడ్డి నియమితులయ్యారు. సెంట్రల్ కౌన్సిల్ మెంబర్స్‌గా డాక్టర్ శివరామచారీ, డాక్టర్ దుర్గరెడ్డి, సలహాదారులుగా డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ తిరుమల్‌రావు, డాక్టర్ రామచంద్రరావులు నియమించబడినట్లు నూతన కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కానీ ఇదిరమ్మ రాజ్యం రాలేదు

- శిథిలావస్థలో ఇందిరమ్మ ఇల్లులు
- భారీ వర్షం పడితే మా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి
- గతి లేని పరిస్థితులలో ఇందిరమ్మ ఇండ్లలో నివాసం
- దళిత వాడ లో ఇందిరమ్మ ఇళ్ళకోసం ఎదురు చూపులు

**వారధి న్యూస్, యాదాద్రి :** యాదాద్రి జిల్లా గుండాలా మండలం మరిపడగ గ్రామంలో దళిత వాడల్లో సుమారుగా 100 కుటుంబాలు ఎన్నో ఏళ్ల నుంచి 1986 లో మంజూరు క కాబడిన ఇండ్లలోనే జీవనం కొనసాగిస్తున్నారు. కాని ఈ గ్రామంలో దళితులు అధికంగా ఉండే గ్రామం ఇది . కాని ఇక్కడ పరిస్థితి చూస్తే చాలా దారుణంగా ఉంది, ఇల్లు ఉన్న లేనట్టు గానే శిథిలావస్థకు చేరుకున్నాయి. అప్పట్లో గ్రామ సర్పంచ్ అయినటు వంటి గౌరవ శ్రీ కీ. శేతాంద్ర యాదగిరి గారు ఏక కాలంలో సుమారు 100 ఇందిరమ్మ ఇండ్లను దళితులకు ఇప్పించారు. అప్పటినుండి నేటి వరకు దళితులని అదే ఇంట్లో నివాసం ఉంటున్నారు . ఈ ఇండ్లు శిధిలావస్తకు చేరు కోవడంతో దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఇంట్లో రెండు మూడు కుటుంబాల జీవనం కొనసాగిస్తున్న వైనం. దీనస్థితిలో ఉన్న దళితుల జీవితాలలో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరి చేసి మా జీవితాలలో వెలుగు నింపాలని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడి ఇందిరామరాజు వచ్చిందని , ప్రజా పాలన అని రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు. ఈ విషయం పై స్థానిక ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య మా దళితుల దీనస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నూతన నిర్మాణ ఇల్లు చేపట్టి మా జీవితానికి వెలుగు నింపాలని వేడుకుంటున్నారు.





## నగరంలోని ప్రభుత్వ హాస్పిటల్స్ వద్ద బైకుల దొంగతనాలకు పాల్పడ్డ యువకుడు

- హైదరాబాద్,సికింద్రాబాద్, బైకు దొంగల అరెస్ట్
- 10 లక్షల విలువగల 18 బైకులను స్వాధీనం చేసుకున్న చిలకలగూడ పోలీసులు
- ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి,అదనపు డీసీపీ నర్సయ్య
- ఏసిపి జైపాల్ రెడ్డి, చిలకలగూడ సి ఐ

**వారధి న్యూస్, హైదరాబాద్ :** హైదరాబాద్,సికింద్రాబాద్ ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పార్కు చేసి ఉన్న బైకులను చోరి చేస్తున్న దొంగతో పాటు ఇద్దరు రిసీవర్లను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేసి వీరి నుంచి రూ.10 లక్షల విలువ చేసే 18 బైకులను స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం చిలకలగూడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేసంలో ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి,అదనపు డీసీపీ నర్సయ్య, ఏసిపి జైపాల్ రెడ్డి, చిలకలగూడ ఎస్హెచ్ఓ అనుదీప్,లు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డికి చెందిన శ్రీనివాస్ కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.2018లో ఎల్లమ్మ అనే మహిళలను పెళ్లి చేసుకున్నాడు.తరువాత ఎల్లమ్మ చనిపోవడంతో రెండో భార్య లక్ష్మీని పెళ్లి చేసుకున్నాడు. పోషించడానికి కుటుంబానికి సరిపడ డబ్బులు లేకపోవడంతో సులువుగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. గతంలో కామారెడ్డి నుంచి చర్లపల్లికి వచ్చిన శ్రీనివాస్ హైద్రాబాద్ సులువుగా డబ్బులు సంపాదించేందుకు బైకు దొంగతనాన్ని ఎంచుకున్నాడు.దొంగతనం చేసిన బైకులను తెలిసిన వారికి తక్కువ ధరలకు విక్రయించడం పరిపాటిగా మారింది.రెండు రోజుల క్రితం గాంధీ ఆసుపత్రిలో పార్కు చేసి ఉన్న బైకులు ఒక్కొక్కటికి మాయం అవుతుండడంతోతో పాటు పదుల సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో చిలకలగూడ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రమేష్‌గౌడ్, అంజనేయ తో పాటు సుకుమార్,జగనేష్ పేజ్ మాదర్ బాషా,గణేష్,వినయ్ కుమార్,కృష్ణ,హోం గార్డులు గట్టిగా మాట వేశారు.సికింద్రాబాద్ గాంధీ ఇస్పత్రిలో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వందల బైకులు గాంధీ హాస్పిటల్ ల్లో పార్కు చేసి ఉంటాయి.బైక్ దొంగ శ్రీనివాస్ బోరి చేసే సమయంలో ఒక్కొక్క సారి గుండు చేయించుకుని గుర్తుపట్టరాకుండా గాంధీలో బైకులను చోరీ చేసేందుకు ప్లాన్ ప్రకారం గంటల కొద్ది వేచి ఉంటాడు. కొద్ది రోజుల్లో నిందితుడు నాలుగు బైకులను తెలిసిన వ్యక్తులకు విక్రయించాడు.అయితే సీసీ పుటేజీలో పరిశీలించిగా బైకులను దొంగిలించిన వ్యక్తి ఎవరో ఆరా తీయగా మొదటి రోజు నిందితుడి ఆనవాళ్లు సరిగ్గా తెలియరాలేదు. రెండో సారీ నిందితుడి ఆనవాళ్ల కాన రాకపోవడంతో గాంధీ అస్పత్రి నుంచి ఎక్కడికి ఏళ్ళాదన్న పుటేజీలను పరిశీలించి ఎట్టకేలకు నిందితుడు శ్రీనివాస్ ఆచూకి తెలుసుకున్నారు.నిందితుడిని పట్టుకుని ఆరా తీయగా నాంపల్లి నీలోఫర్ ఆసుపత్రి వద్ద, ఈఎస్ఐ అస్పత్రి వద్ద, ఉస్మానియా ఆస్పత్రి వద్ద,మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి,మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద, సికింద్రాబాద్ మెట్టుగూడ మెట్రో స్టేషన్, నాంపల్లి స్టేషన్ వద్ద, పార్కు చేసి ఉన్న బైకులను దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుడి నుంచి రూ 10 లక్షల విలువ చేసే 18 బైకులను స్వాధీనం చేసుకున్నారు. బైకు దొంగ నిందితుడు శ్రీనివాసునుండి బైకులు తక్కువ ధరకు కొనుగోలు చేసిన యేసు రత్నం,శాంతారావు,లు రూ.పది వేల నుండి ఇరవై ఐదు వేలకు కోనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. తక్కువ ధరలకు వాహనాలు వెక్కిరించే వారి నుండి పౌరులు జాగ్రత్త వహించాలని మోసపోయి కొన్నట్లయితే చిక్కుల్లో పడతారని పోలీసులు తెలిపారు.



## దేవీ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

- ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బిల్లకంటి హరిబాబు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:**నాగర్ కర్నూల్. జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే 54వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లా కంటి హరిబాబు కోరారు ఆదివారం ఆహ్వాన పత్రికను ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే పూజా కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పూజల అనంతరం నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమాన్ని స్వీకరించాలని కోరారు 3వ తేదీన మార్కెట్ శివాలయం నుండి నిర్వహించే శోభాయాత్రకు పట్టణ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు ఓం శ్రీ రక్ష బృందం వారిచే కోలాటాలు శ్రీ వాసవి భజన గ్రూపు వారి భజన కార్యక్రమాలు అడుగుల భజన మహిళల కోలాటంతో నిర్వహించే శోభాయాత్రకు పట్టణ ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆకుతోట మధుమోహన్ సూరంపల్లి రాధాకృష్ణ కొట్ర బలరాముడు డివి నారాయణ పూరి శరత్ బాబు మిడిదొడ్డి నీలకంఠం బాదం పరమేశ్వర్ మలిపెద్ది చంద్రశేఖర్ రాఘవేందర్ వాసు బాబు కిషోర్ శివకుమార్ మాచిపెద్ది సాయి శంకర్ కోక్కంటి శ్రీనివాసులు మిడిదొడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు




## మహిళలకు హక్కుల కోసం ఉద్యమించాలి

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్షి

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** మహిళల హక్కుల కోసం ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం నాగర్ కర్నూల్ సింగిల్ విండో కార్యాలయ సమావేశం హాల్లో ఐద్వా మహిళా సంఘం మూడవ జిల్లా మహాసభలు జిల్లా అధ్యక్షురాలు నిర్మల అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలలో ముందుగా ఐద్వా మహిళా సంఘం పతాకాన్ని జిల్లా సీనియర్ నాయకురాలు వెంకటమ్మ ఆవిష్కరించారు. అనంతరం ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం రక్షణ కోసం కనీస పని వేతనం కుటీర పరిశ్రమల కోసం ఉపాధి కల్పన కోసం ఐక్యంగా మహిళలందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను కొన్ని మాత్రమే అమలు చేస్తున్నదని కేంద్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని స్వేచ్చను హరిస్తున్నదని ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నదని ఆమె ధ్వజమెత్తారు. మహిళలు స్వతంత్రంగా ఎదిగేందుకు చైతన్యం కావాలని ఆమె కోరారు. దేశంలో, రాష్ట్రంలో మహిళా హక్కుల కోసం ఐద్వా ప్రజాతంత్ర మహిళా సంఘం పనిచేస్తున్నదని లక్షలాది సభ్యత్వం కలిగి సమస్యల పై పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తూ మహిళలకు రాష్ట్రంలో జిల్లాలలో అండగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నదని ఆమె వివరించారు. గత మూడు సంవత్సరాల నుండి జరిగిన కార్యక్రమాలను సమీక్ష చేసుకొని భవిష్యత్తులో కార్యాచరణ చేపట్టేందుకు ఈ మహాసభలను నిర్వహించుకుంటున్నామని నాగర్ కర్నూలు జిల్లా ఐద్వా కమిటీ గణనీయంగా కృషి చేస్తున్నదని ఈ కృషిని కొనసాగిస్తూ మహిళా సంఘం అభివృద్ధి కోసం విస్తృత అయ్యేందుకు కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో ఉద్యమాలను ఉధృతం చేయాలని కోరారు. ఐద్వా పోరాటం వల్ల నిర్భయ చట్టం లైంగిక వేధింపుల చట్టం ఆస్తి హక్కుల చట్టం 498 చట్టం సాధించామని ఆమె వివరించారు ప్రభుత్వాలు ఈ చట్టాలను పకడ్గా ఇబ్బందిగా అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని న్యాయం చేయాలని ఆమె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ మహాసభ ద్వారా ఈ మహాసభలో ప్రజలకు ఉచిత విద్యా వైద్యం అందించాలని జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని బెల్ట్ షాపులను రద్దు చేయాలని గంజాయి డ్రగ్స్ ను అరికట్టాలని తీర్మానాలను ఏకగ్రీవంగా చేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కందికొండ గీత, ఉపాధ్యక్షురాలు వెంకటమ్మ, సునీత, శ్రీలక్ష్మి, దీప, సంధ్య, ఈశ్వర, చెన్నమ్మ వివిధ మండలాల మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టపాకాయలు కాల్చడంతో దేవర మూవీ బ్యానర్ కు మంటలు కారకులైన వ్యక్తుల పై పోలీసులకు ఫిర్యాదు

- ఎఫ్ఆర్ఐ నమోదు చేసి దర్యాప్తు చేపట్టాము
- చిక్కడపల్లి సీఐ ఏరుకొండ సీతయ్య

**వారధి న్యూస్, హైదరాబాద్ :** ఆర్టీసీ క్రాస్ రోడ్ సుదర్శన్ థియేటర్ మేనేజర్ రావుల శ్రీనివాస్ రెడ్డి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో దేవర మూవీ బ్యానర్ మంటలు అంటుకోవడం పై ఫిర్యాదు చేశారు. శుక్రవారం రోజున సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ యొక్క "దేవర" సినిమా విడుదలైన సందర్భంలో ఉ.1100 గంటల షో సమయానికి థియేటర్ ఆవరణలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఎన్టీఆర్ హోర్డింగ్ ముందు అనుమతి లేకుండా టపాకాయలు కాల్చడం వల్ల పక్కనే ఉన్న సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ హోర్డింగ్ కి మంటలు అంటుకొని పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఇలా మంటలు అంటుకోవడం వల్ల సినిమా వీక్షించడానికి వచ్చిన ప్రేక్షకులు భయభ్రాంతులకు గురయ్యారు . త్రుటిలో ఆ మంటలు థియేటర్లో వ్యాపించకుండా అదుపు చేయడం జరిగిందని థియేటర్ మేనేజర్ తెలిపారు. బాణా సంచారం కాల్చి ఎన్టీఆర్ బ్యానర్ మంటలు అంటుకోవటానికి కారాకులైన వ్యక్తులను గుర్తించి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు జరిగిందని థియేటర్ యజమాని తెలిపారు . ఈ ఫిర్యాదు పై చిక్కడపల్లి ఇన్స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.




## బృందగాన పోటీల్లో లార్డ్స్ విద్యార్థుల జయకేతనం

**వారధి న్యూస్, బాలాపూర్:** భారత్ వికసిత్ పరిషత్ ఆధ్వర్యంలో దేశభక్తి గీతాల బృందగాన పోటీలను కూకట్ పల్లి పిఎన్ఎం పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో లార్డ్స్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చూపించి జయకేతనం ఎగురవేశారు. భారతీయ సంస్కృతి, దేశభక్తిని ప్రతిబింబించేలా లార్డ్స్ విద్యార్థుల బృందగానం ప్రేక్షకులను మనోహరంగా అలరించింది. ఈ విజయం తెలంగాణా రాష్ట్ర స్థాయిలో నమోదయ్యింది. లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప మరియు వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, దేశభక్తి మరియు ఆ విలువలను విద్యార్థులలో పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం. ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులను శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత వికాస్ పరిషత్ సంచాలకులు రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి మరియు ఇన్చార్జ్ రేఖా సాగర్ పాల్గొన్నారు. లార్డ్స్ యాజమాన్యం విజయం సాధించిన విద్యార్థులను సత్కరించి అభినందించింది.



## జర్నలిస్టులకు ఇండ్లు , ఇండ్ల స్థలాలను కేటాయించాలి

- కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలి.
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి
- కాలూరి శ్రీను

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:**జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి ,కొల్లాపూర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు , ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( IFWJ ) జాతీయ మహాసభలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధర పట్టణంలో జరుగుతున్న జాతీయ సమావేశాలలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ అధ్యక్షులు త్రివిక్రమ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగావారు మాట్లాడారు. గత 20, 30.ఏళ్లుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ జీవితాలను సమాజం కోసం అంకితం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీ జర్నలిస్ట్ లకు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కిరాయి ఇండ్లలో ఉంటూ అద్దె చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామంటూ గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల జీవనస్థితిగతులను అర్థం చేసుకొని వెంటనే స్పందించి జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలలో అనారోగ్యం బారిన పడి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు మీడియా అకాడమీ నుంచి పది లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి ,అచ్చంపేట ఎమ్మెల్యేలు నియోజకవర్గం కేంద్రంలో ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు స్పందించకపోతే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాలలో రిలే దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమార్ల భాస్కర్ , సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ, లక్ష్మణ్ రాజ్, రఫీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## దేవి నవరాత్రులకు వాటర్ పౌండ్ ను ఏర్పాటు కోసం వినతి

- బన్సిలాల్ పెట్ డివిజన్ అధ్యక్షుడు వెంకట్ రాజన్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** బన్సీలాల్ పేట్ డివిజన్ లో దేవీ నవరాత్రులు పురస్కరించుకొని మహిళలకు ప్రత్యేకంగా బతుకమ్మ వేయడానికి వాటర్ కెనాల్స్ దేవాలయాల వద్ద ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి తలసాని యాదవ్ కి వినతి పత్రం అందించిన వెంకట్ రాజన్ . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రత్యేకంగా మహిళలకు బతుకమ్మ వేయడానికి. ట్యాంక్ బండ్ దూరమవుతుందని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం శరన్నవరాత్రు లో ఏర్పాట్లు చేయడం జరిగింది. జి.హెచ్.ఎం.సి . అధికారులు డివిజన్ లో ప్రతి దేవాలయం దగ్గర వాటర్ ఫౌండను ఏర్పాటు చేయాలని టి.ఆర్.ఎస్. పార్టీ మహిళ నాయకురాలు నాగలక్ష్మి మంత్రి ని కోరారు . వెంటనే స్పందించి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించి జి.హెచ్.ఎం.సి. జోనల్ కమిషనర్ కు దేవీ నవరాత్రులు లో భాగంగా పూర్తి ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు . అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిమన్ నాగలక్ష్మి జన్మదిన సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ . ఈ కార్యక్రమంలో బి .ఆర్ .ఎస్. పార్టీ అధ్యక్షుడు ఎల్. వెంకటేశం రాజు పాల్గొనడం జరిగింది.

## మేడ్చల్ జిల్లా గ్రంథాలయంలో పరిశుభ్రత కార్యక్రమం

**వారధి న్యూస్, మేడ్చల్:** గ్రంథాలయాల దీప్తి వాటి పరిశుభ్రత స్వచ్ఛత హీ సేవలో భాగంగా, ఆదివారం మేడ్చల్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ విద్యార్థులు సంజయ్ సాహుల్ ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు.గ్రంథాలయాల దీప్తి వాటి పరిశుభ్రత వనరుల కల్పన అనే విన్నూత కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర నోడల్ అధికారి, విద్యాశాఖ గవర్నర్ కార్యాలయ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేష్ రూపకల్పన చేశారు.రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలు, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు గ్రంథాలయంలోని పరిసరాలను శుభ్రపరచడం, పుస్తకాల దుమ్ము, ధూళిని తొలగించడం, క్రమ పద్ధతిలో విభాగాల వారీగా సర్దడం ప్రధాన ఉద్దేశం.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేష్ బాబు, సిబ్బంది నాగవేణి, ప్రవళిక, విద్యార్థులు సాయికృష్ణ, శ్రీజ, పాఠకులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్లో సీటు సాధించిన విద్యార్థి కి సన్మానం

**వారధి న్యూస్, శ్రీరంగపూర్:**వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన పుల్లగురి టాగూర్, తన తండ్రి పుల్లగూరి నరసింహ (హోంగార్డు)తో కలిసి మణిపూర్ రాష్ట్రం ఇంపాల్ లో 222 మార్కులు సాధించి అల్ ఇండియా ర్యాంక్ 1 నుండి 5వ వరకు రాగా, వనపర్తిలో 6వ తరగతిలో సీటు సంపాదించాడు.ఈ సందర్భంగా, టాగూర్ ను గ్రామస్తులు, కాలనీ వాసులు సన్మానించారు. హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ తన పిల్లలను ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తున్న పుల్లగూరి నరసింహని ఆయనను అభినందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ, "కేంద్రీయ విద్యాలయ, జవహర్ నవోదయ విద్యాలయ, ఆర్మీ స్కూల్, సైనిక్ స్కూల్ వంటి అగ్ర ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం



పొందడం ఒక గొప్ప గౌరవం. ఈ స్కూళ్లలో అడ్మిషన్ పొందడం ద్వారా పిల్లలకు అత్యుత్తమ విద్యను అందించవచ్చు. సైనిక్ స్కూల్ విద్యతో పాటు క్రమశిక్షణను కూడా నేర్పించి, విద్యార్థులను మెరుగైన వ్యక్తులుగా మార్చుతుంది," అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




## మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా బ్రహ్మానందం కు ఐఫా అవార్డ్ !!!

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో రాజ్యశ్యామల ఎంటర్టైన్మెంట్స్ & హౌస్ ఫుల్ మూవీస్ బ్యానర్ పై గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం రంగమార్తాండ. విమర్శకుల ప్రసంశలు పొందిన ఈ చిత్రంలో రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం పోటీపడి నటించారు. దర్శకుడు కృష్ణవంశీ ఈ సినిమాను తీర్చి దిద్దిన తీరు అద్భుతం. ఇళయరాజా సంగీతం, సిరివెన్నెల సీతారామశాస్త్రి సాహిత్యం ఇలా సినిమాకు ప్రతీది ఒక హైలెట్ గా నిలిచాయి. ముఖ్యంగా బ్రహ్మానందం, ప్రకాష్ రాజ్ హాస్పిటల్ ఎపిసోడ్ సినిమా చూసిన పతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి. అలా చక్రపాణి, రాఘవరావు పాత్రలు కొంతకాలం ప్రేక్షకుల మనసులో చారగని ముద్ర వేసుకున్నాయి. తాజాగా దుబాయ్ లో జరిగిన ఐఫా అవార్డ్స్ కార్యక్రమంలో లెజండరీ నటుడు బ్రహ్మానందం కు ఉత్తమ సపోర్టింగ్ కేటగిరీలో అవార్డ్ రావడం విశేషం. ఈ అవార్డ్ ను మెగాస్టార్ చిరంజీవి చేతులమీదుగా బ్రహ్మానందం అందుకున్నారు. "ఈ అవార్డ్ రావడం తనకు సంతోషాన్ని ఇచ్చిందని, ఈ క్రెడిట్ మొత్తం డైరెక్టర్ కృష్ణవంశీకి చెందుతుందని, రంగమార్తాండ చిత్ర యూనిట్ సభ్యులు అందరికి అభినందనలు, మంచి సినిమాలో మంచి పాత్రతో ఆడియన్స్ ను రంజింపచే అవకాశం రావడం మర్చిపోలేని అనుభూతి" అని బ్రహ్మానందం తెలిపారు



## చిన్నారి గుండెలకు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ భరోసా

మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. చిన్నారి గుండెలకు తన వంతు భరోసా కల్పించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా 'ఫ్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్' హైదరాబాద్ బంజారాహిల్స్ రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సాయి దుర్గ తేజ్. చిన్నారుల్లో హృదయ సంబంధ సమస్యలకు చికిత్స అందించేందుకు 'ఫ్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్' చేస్తున్న ప్రయత్నాన్ని సాయి దుర్గ తేజ్ అభినందించారు. ఈ సంస్థకు తన వంతుగా 5 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. మనమంతా కలిసి పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టిద్దామంటూ పిలుపునిచ్చారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. ఆయన మంచి మనసును రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు, ఫ్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశంసించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే సాయి దుర్గతేజ్..ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షా లు, వరదలతో ఇబ్బంది పడిన తెలుగు ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా 20 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. అలాగే విజయవాడలో పర్యటించి అమ్మ అనాథాశ్రమానికి 2 లక్షల రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయలు విరాళం అందజేశారు. తనకు వీలైనంత సేవా కార్యక్రమాలు చేస్తూ అవసరంలో ఉన్న వారికి అండగా నిలబడుతూ రియల్ హీరో అనిపించుకుంటున్నారు సాయి దుర్గ తేజ్.



## స్వాగ్‌లో మహారాణి రుక్మిణీదేవిగా రీతు వర్మ

అందం, ప్రతిభ గల అతి తక్కువ మంది తెలుగు హీరోయిన్స్ లో ఒకరు రీతు వర్మ. పెళ్లి చూపులు, టక్ జగదీశ్, వరుడు కావలెను, కనులు కనులను దోచాయంటే వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది రీతు వర్మ. ఫిలింమేకర్స్ లో ప్రామిసింగ్ యంగ్ యాక్ట్రెస్ గా పేరు సంపాదించుకుంది. తెలుగుతో పాటు తమిళంలోనూ పలు క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తోంది రీతు వర్మ. ఆమె అప్ కమింగ్ రిలీజ్ స్వాగ్ తో మరోసారి ప్రేక్షకుల్ని అలరించబోతోంది. స్వాగ్ సినిమాలో వింజామర వంశ మహారాణి రుక్మిణీ దేవి పాత్రలో రీతు వర్మ కనిపించనుంది. మహారాణి రుక్మిణీదేవి పాత్రతో ఆమె అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వాగ్ లో రీతు వర్మ క్యారెక్టర్ హైలైట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేసేందుకు ఇష్టపడే రీతు వర్మ..మహారాణి రుక్మిణీదేవి పాత్ర కోసం ప్రత్యేకంగా సన్నద్ధమైంది. ఆమె ఎఫర్ట్ స్క్రీన్ మీద కనిపించబోతోంది. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. హాట్ స్టార్ కోసం ఓ వెబ్ సిరీస్ లో నటిస్తోంది. రీతు వర్మకు ఈ సిరీస్ డిజిటల్ డెబ్యూ కానుంది. శ్రీ విష్ణు హీరోగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో దర్శకుడు హసిత్ గోలి రూపొందించిన స్వాగ్ మూవీ అక్టోబర్ 4న థియేటర్స్ లోకి రానుంది.